# ★ఈనాటి జనకుడు

రచన:
★శ్రీమతి సులోచన★

"భ్రష్టమైన దానివెంటల్లా సిగ్గూ, ఛీత్కారం విడిచి మర్యాదని మంటగలిపి సంస్కృతిని చావగొట్టి వెడుతూంటే రోగాలురాక మానతయ్యా, రెణాలు పుట్టకపోతయ్యా! జాగర్తనేది ముందుగానే పడాలిగాని తరువాత అనుకొంటే ఏంలాభం?—విచారిస్తే ఏంలాభం? పుట్టింది దేనికి? పెరుగుతోంది దేనికి? ఇటువంటి అప్రాచ్యపు పనులుచేసి వంశాన్నీ, గౌరవాన్నీ అప్రతిష్టపాలు చేయటానికేనా? బజార్లో తలెత్తుకు తిరగటానికేనా? నీతినివిడిచి, వాళ్ళవెంటపడి పిచ్చెత్తి పెళ్ళాన్నీ మర్చిపోయి, ఏదో చదువుతున్నామనీ, ఉద్యోగాలుచేసి, ఉద్ధరిస్తామనీ చెప్పి—వాళ్ళ చీరలతాకిడికి వికటమైన నవ్వులకు, చూపులకు, వూపులకు మురిసి మైకంకమ్మి దాస్యంచేసి, డబ్బుకూ డబ్బు తగలబెట్టుకొని తెచ్చుకొన్న బహుమానం- ఇదే నన్నమాట,!" అని అన్నాడు ఒకసారి తండ్రి అన్నం తింటో—

'కనపడిందాన్నల్లా మోహించి, జీవించలేనని కాళ్లుపట్టుకొని బ్రతిమాలి ఒప్పించి- ఆ అనుభవాన్ని జీర్ణించుకొని, అనుభూతిని సంపాదించి- చివరకు బంధంలోచిక్కి యిలాటి రోగాలతో బయటపడి తిప్పలుతీసుకొని, ఆపరేషన్లు చేయాల్సిన అవసరం కలిగేకన్నా- ఈ జాగర్త ముందుగానే పడకూడదా అంట, చదివేది ఇటువంటి జ్ఞానంకలిగి ఉండేందుకుకాదూ! చదువుతున్నాడు చదువు! ఏం లాభం? ఇంగితజ్ఞానం లేకపోయినప్పుడు- అదైనా రోజూ క్రమంగా కాలేజికి వెళుతూన్నాడా అంటే అదీలేదు. అష్ట గాడిదలా తిరగడం ఒకటి నేర్చుకొన్నాడు. సినిమా హాల్ల దగ్గర, రైలుస్టేషన్ల దగ్గర కార్లస్టాండ్ల దగ్గర; మానవజన్మెత్తింది దేనికి? మర్యాదని మట్టిపాలు చేయటానికేనా? రేపు వీధిలో పోతుంటే 'ఛీ' అని వూస్తారనేది తెల్సుకో నక్కర్లేదు!' అని అన్నాడు మరోసారి పడుకోబోతూ-

నిజంగా వెంకట్రామయ్యలాటివ్యక్తి అనాల్సిన మాటలుకావు, కాని తప్పలేదు. పిల్లనిచ్చి గొప్ప కట్నాలు కట్టబెట్టినవాడు కాబట్టి, అల్లుడు తప్పుడు త్రోవని బడుతూంటే గర్హించి, విమర్శించి సక్రమ మార్గంలో పెట్టే బాధ్యత తలితండ్రులకు ఏపాటి వుందో తనకూ ఆ తవుండడంచేత అలా అనవలసివొచ్చింది. మనిషన్న తర్వాత మంచిచెడ్డలు హెచ్చుతగ్గులూ వుంటయ్యనే సత్యాన్నయితే వొప్పుకుంటాడుగాని మరీ యింతవిపరీతం కలిగి వుండటమనేది ప్రకృతిసిద్ధం కాదన్నీ అలా అనుకోడం పొరబాటనిన్నీ. అది కేవలం వ్యక్తి యొక్క దౌర్బల్యంమీద ఆధార పడుతుందనీ తెలుసుకొన్నవాళ్ళలో వెంకట్రామయ్య ఒకడు.

మరీ వెంకట్రామయ్యను గొంతు పట్టుకున్న దేమంటే అల్లుడి మ్లేచ్ఛ తుచ్ఛపు చేష్టలు. గొప్పగా మంచివాడు జీవితంయొక్క లోటుపాట్లను తెలుసుకొన్న వాడు అని పిల్లనిచ్చి వైభవోపేతంగా పెళ్లిచేసి నలుగురిచేతా ఔననిపించుకున్న వెంకట్రామయ్యలాటి వ్యక్తులకు అటువంటి చేష్టలుగల అల్లుడువుండటం గౌరవ ప్రతిష్టలకు భంగంకాక మరేమిటి? అయన్ని ఎరిగిన వాళ్లూ, అయన్నిగురించి బాగా తెలిసినవాళ్లు చెప్పే దేమంటే అటువంటి ఉదారుడు, ఉదాత్తుడు లేడని దొరకడని చేల వ్యవహారాల్లో తగాదాలొచ్చినా అంతకుముందు చెడబడా కొట్టుకు తిట్టుకున్నా, వెంకట్రామయ్య దగ్గరకొచ్చి పరిష్కారం చేసుకొని సుమార్గం అనిపించుకొని పోవాల్సిందే! అలా అనిపించుకొని పోయినవాళ్లు చాలామంది. సంస్కార ప్రియుడనిగూడ ప్రతీతి. మొన్న సుబ్బారాయుడు వచ్చి తనపదిహేడేళ్ల కూతురుకు భర్తచనిపోతే చేస్తున్నాను; మీఅభిప్రాయమేమని

అడిగితే—తనకు అటువంటి వివాహాలు చేయటంల్లో అభ్యంతరం లేదనిన్నీ పైగా చేసేవాళ్ళని ప్రోత్సాహిస్తాననిన్నీ—నీవు తప్పకుండా చేసి ఆదర్శవ్యక్తివి కమ్మనీ చెప్పాడు. ఇలాంటివే చాల కృష్ణయ్యగారు పెద్దవాళ్ళ మనుకొనే వాళ్ళలో ఒకరు తన ఎనిమిదేళ్ళపిల్లకి ఆస్తి వస్తోందిగదా అని పెళ్ళిచేయ ఉపక్రమిస్తే అది ఎవరు చెప్పింతర్వాత ఆగాడో చూసినవాళ్ళకీ విన్నవాళ్ళకీ తెలుస్తుంది అటువంటి వెంకట్రామయ్యకు తన అల్లుడుమూలగా తలపైకెత్తే యోగ్యత లేకపోవటంవల్ల కష్టం కలగమంటే కలగదూ!

వెంకట్రామయ్యకు ఒక్కగానొక్క కూతురు, వేదవల్లి. మద్రాసులో ఇంటర్ ఫస్టియర్ చదువుతుంది. ఆ ప్రాంతాల్లో ఆడవాళ్ళ కాలేజీలు లేకపోటంచేత మొగవాళ్ళకాలేజీలలో వాళ్ళుచేసేకొంటె పనులు సహించలే. నేరుగా తమ్ముడికి అక్కడ వుద్యోగంఅయితే అక్కడకు పంపాడు. తమ్ముడి సోత్సాహ ప్రోత్సాహాలమీద.

తండ్రి అన్నమాటలన్నీ విన్నది కాని సమర్ధించుకోలేకపోయింది మరీ తనభర్త యింత యిదవుతాడని అనుకోలేదు తను మూడునాలుగు వుత్తరాలు వ్రాసినమీదట ఒక్క వుత్తరం భర్త దగ్గర్నుంచి వస్తూన్నా తను రెండుమూడు పేజీలకు తక్కువలేకండా వ్రాస్తుంటే భర్తదగ్గర్నుంచి క్లుప్తంగా పదిపంక్తుల్లో ఉత్తరాలొస్తున్నా— ఏవో కారణాలు కల్పించుకొని ఊహించుకొని తృప్తిపడేది కాని ఇలా అవుతాదని తను వూహించనేలేదు ఆయనగారు వ్రాసే వుత్తరాల్లో తనమీద ప్రేమకొగ్గినట్టూ వుండేదిగాదు మరోలా వూహించేందుకు

స్కూలుఫైనల్ కొన్నేరోజుల్లో వివాహమయింది వేదవల్లికి ఆరోజుల్లో భర్త ఎలాటివాడనుకుంది ఆలోచించేది గాదు అందరి భర్తలకి మల్లే తనభర్తగూడా అంతే ననుకొనేది. తన భర్తలో ఒక ప్రత్యేకత వుందని ఆమె తెలుసుకొన్నది మద్రాసుచదువుకు వెళ్ళకముందే. కథకుడని గొప్పగొప్ప కథలు వ్రాసి పేరుసంపాదించుకొంటున్నాడని తను అతన్నే పెళ్ళాడటానికి కారణం అతనిలోవి ప్రత్యేకత తెలిసిగాదు, తలిదండ్రులు చెప్పినమాటలువిని చేసుకొన్న బాపతేకాని అంతకుముందు తెలిసికాదు ప్రేమించి కాదు.

మొదట్లో ఆయన్ని చూడగానే ఏదోయిదిగా వుండేది, మళ్ళామళ్ళా చూడాలనిపించేది, అన్నం తింటూంటే తలుపుచాటుగా తల దువ్వుకొంటూంటే పెరట్లో నీళ్ళు పోసుకుంటూంటే కిటికీ చువ్వల్లోగుండా బాగాజ్ఞాపకం తను ఓరోజున ముస్తాదై స్కూలుకు వెళుతూంటే ద్వారంలో ఎదురై కళ్ళలోకిచూశాడు. తడవుగా తలకాయ వంచుకొని పరుగుతీసింది ప్రక్కలోకి పైట సవరించుకొంటో అప్పుడు ఎందుకోగాని చెప్పొద్దూ వళ్ళు జలదరించి మొగ్గలు తొడిగింది. అటువంటి అనుభవాల్ని జరిగిన వాటినీ జరగనున్న వాటినీ వూహించుకని ఆలోచించేది అందుకుమించి భర్త యోగ్యతాయోగ్యతలు ఆలోచించేది గాదు తను.

ఇప్పుడు తెలిసింది భర్తనుగూర్చి ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా వున్నదీ తను ఏమీ ఆలోచించటం లేదు. ఇంకా నాలుగురోజులుకు వస్తుందనగా యింటికీ, భర్తకీ వుత్తరాలు వ్రాసింది స్టేషన్‌కురమ్మని. నాన్నవచ్చాడు భర్త రాలేదు. తనకథ ప్రూఫులు దిద్దటంచాత అవస్యమై రాలేదని తరువాత చెప్పాడు. నిందించలేదు. నమ్మింది

'బాగారాశావే పేపర్లు, ప్యాసవుతావా?' అని అడిగాడట వెన్నెలరాత్రి చెక్కిళ్ళు సవరిస్తూ

'మీరు-'

'నా సంగతి వేరేచెప్పాలా?- రెండింట్లో ఖచ్చితంగా పోయింది.' ప్రక్కకుతిరిగి అన్నాడు

వేదవల్లికి అర్థంకాలేదు. తనకి వుత్తరాల్లో బాగా చదువుతున్నాను, కథలురాయడం తగ్గించాను ఎక్కువభాగం చదువుకే వినియోగిస్తున్నాను నీవుకూడా శ్రద్ధగా చదువుతున్నావని అనుకుంటున్నాను, అని రాశేవాడు అలా దీక్షగా చదివితే రెండింట్లో పోటానికి కారణం? అందుల్లో కారణం ఖచ్చితంగా- నా సంగతి వేరే చెప్పాలా? అంటే తనకు వారినిగురించి తెలిసింది బాగాచదువుతారనే ఆమెకి అనూహ్యంగాతోచింది,

ఇదిజరిగిన పదిరోజులకుగా మాను. తెనాలి ఆస్పత్రిలో రోగంతో వున్నాడు. ఆపరేషన్

చెయ్యాల్సి వచ్చేటట్లు వున్నది' అని వెంకట్రామయ్యకు చెప్పారు ఎవరో. అదరా బాదరా పరుగెత్తుకుపోయారు అందరున్నూ.

అల్లుణ్ణిగూర్చి తనకు తెలిసిన విషయాల్ని మంచివీ, చెడ్డవీ- ఇతరులకు తెలియని ముఖ్యంగా కూతురుకు తెలియని విషయాల్ని కూతురుకు చెప్పలేదు వెంకట్రామయ్య సౌమ్యుడు ముందు వెనుకలు తెలిసినవాడవటం చాత

ఇక్కడ అల్లుడిగారి కుటుంబాన్ని గూర్చి కొంతచెప్పవలసి వుంటుంది మరి వెంకట్రామయ్య వియ్యంకుడు సంస్కారప్రియుడు మట్టుక్కాదు. అసలు ఈకాలంలో వుండవలసినవాడు కాదనిపిస్తుంది ఒక్కొక్కప్పుడు. పూర్వాచారపరాయణుడు పిలకలుతీయించి క్రాపులు పెట్టటం హిందూమతానికి తీరనికళంకం ఇదిఎక్కువకాలం నిలువదూ, ఈ ఆంగ్లవిద్య మానవుల్లోని మానవత్వాన్ని నశింప జేస్తూన్నది అని మర్రిచెట్టుక్రింద ఉపన్యాసా లిస్తూంటాడు తీరిగ్గా కూచుని. కొడుకుఆచారం ఆయనకి సుతరామూ గిట్టదు. సరిగదా తట్ట తగలేసుకొనే వ్యవహారమని అంటూ వుంటాడు ఆంగ్లవిద్య నేర్పించవద్దనిచేసిన కృషి, పడ్డశ్రమా అంతాయింతా కాదు కాని ఫలించకుండా పోయింది భార్యపట్టు ఎక్కువ కావటంమూలాన ఈ రోగంవచ్చాక కిపీసం చూట్టానిగ్గూడా కొడుకు దగ్గరకురాలేదు పైగా ప్లేచ్ఛుడసి తుచ్ఛుడని తిట్టడం సాగించాడు చాటుగా

రెండునెలలు పెదతల్లీ, అత్తా తండ్రీ వెట్టి చాకిరి చేశాక నయమయింది.

ఓరోజు కూచోబెట్టి చెప్పాడు వెంకట్రామయ్య —

"నువ్వింకా అరకాయతనపు చేష్టలుమానలేదు ఇరవైయేళ్లు వచ్చినయ్ రేపు బి.ఏ. గగవటోటున్నావ్. ఇంకాలోకం దేనిమీద నడుస్తుందో తెల్సుకోలేక పోయావంటే శోచనీయం. లోకంలోవాళ్ళ వెంటపడి—సంఘంలో గౌరవంలేక వంశప్రతిష్ఠల్ని మంటిలోగలిపి, ఆస్తంతా ధ్వంసమై, చివకు కూటికీ గుడ్డకీ ధికాణాలేక వీధులవెంట పెధలుగా సంచరించేవాళ్లని చూట్టంలేదా? వాళ్ళవిలును లెక్కించలేవా? మరినీవు కథల్లో వెలగబెట్టేంతా ఏమిటి? వీటిఔచిత్యా నౌచిత్యాల్ని విమర్శించలేదా? ఇప్పటికైనా జాగృతి తెచ్చుకొని సంచరించి అందరిచేతా ఔననిపించుకో.' అని వెళ్లేప్పుడుగూడా అదేచెప్పాడు తలవూపాడు విన్నట్టు—ఆచరిస్తా నన్నట్టు.

అనుకొన్నట్టుగానే అల్లుడు రెండు సబ్జక్టుల్లో తప్పి కూచున్నాడు. ఇక చదవనంటున్నాడు

"చదవకండా నువ్వుచేసేదేమిటి? పొలంపోయి పనిచేయకపోతే మాన్లే. గొడుగు చేతపట్టుకొని పనిచేయించటంకూడా చేతకాదే, అలాంటప్పుడు చదువుచదవక ఏమీచేయక ఏంచేద్దామని" అన్నాడు వెంకట్రామయ్య తప్పినందుకు ఏమీ యిబ్బంది లేదన్నట్టు.

ఆ మాటలకి సమాధానంచెప్పలేదు

'చదవండి ఆ రెండుసబ్జక్టులు పూర్తిచేసుకోండి. ఇంటిదగ్గర ఏంచేస్తారు? వూరికినే కూచోడం ఎవరికీ యిష్టంవుండదు. మీయిష్టమైతేనే మద్రాసుకు వెళ్ళను. ఇక్కడే చదువుకొంటాను' అని అన్నది భార్య ఓరోజు పగలు పడకగదిలో

తను యింటిదగ్గరుండి ఏమీచేయలేనని కాకపోతే రాసుకోవడంతప్ప ఆపైన ఏమీ చేయలేనని తెలుసు తిరిగిన పట్టణాలే తిరుగుతూ తిన్న హోటల్సులోనే తింటూ, చూసిన సినిమాహాల్లోనే చూస్తూ-వుండడం, డబ్బును వ్యయపర్చడం ఎవరికీ యిష్టపడుతుంది? ఎవరికి కష్టమనిపించదు?

మరోరోజున అన్నది భార్య.

'మీరేదో చదువుమానేసి తిరగాలని చూస్తున్నారుగాబోలు దాన్ని హర్షించేవారెవరూ వుండరు ఇదివరకుచేసినదుమారాన్నిమరిచిపోయారా?

ఆ విషయంలో తనతండ్రి ఏనాడో యిచ్చేలేదు ఒకసారి తను వింటూండగానే ఎవరితోనో అంటున్నాడు

'ఈ చదువులు ఎవర్ని ఉద్ధరించనండీ? ఇటు పెళ్లాన్నీ ఇటుతల్లితండ్రులను వేధించుకు తినటం తప్ప ఏదో చదువుతున్నామని చెప్పేదీ, అడ్డమైన తిరుగుళ్ళు తిరిగేదీ- మచ్చుకుమావాడు చూడండి!

సహించలేకపోయాడు. కాని ఏమీ అనలేకనూ పోయాడు, తన తల్లిచెప్పింది చదవమనే, ఇంతా యిద్దరు ముగ్గురు స్నేహితులు చెప్పిందీ ఆ సలహాయే.

అల్లుడుగారికి చదువాల్సిన అవసరం కనబడింది. భర్త యిష్టంమీద మద్రాసు వెళ్ళింది వేదవల్లి.

'ఇక్కడేవుంది చదువుకో' అన్నాడు వెంకట్రామయ్య, అల్లుడు తప్పుడుత్రోవలకి పోకుండా కాపాడటానికి, చదువుతాడనేది బాగా తెలిశాక.

ఇప్పుడు అల్లుడు మునుపటిమల్లె తిరగటం లేదు ధనంవ్యయపర్చడంలేదు. బజారునవస్తోంటే తలవుచాటుగా ఎదురుగ్గా ధీమాగా, ఆశగాచూసే ఆడవాళ్ళవంక చూడటంలేదు. అసలు రేకెత్తడం లేదు. వెంకట్రామయ్య బలవంతంమీద మొదట్లో నెలకొక్కసారి టూర్‌చేసి వచ్చేవాడుగాని, దానుదాను ఆదీ మానుకొన్నాడు. తనకు బాగా స్నేహితులైన యిద్దరి ముగ్గురిలో- ఒకరోజు వెంకట్రామయ్యతోనే ఆరోగం రావడం నాకెంతైనా మంచిని చేకూర్చింది. కుళ్ళనంతా కడిగేసింది' అనేవాడు

నవ్వి వూరుకోనే వాళ్ళు.

వేదవల్లి చాలా వుత్తరాలు వ్రాసింది దాదాపు వాటి సారాంశాలన్నీ వొక కోణంలోనే ఇమిడి వుంటాయ్ మీ రెలావున్నారు? మునుపటిలాగ వుండటం కాదుగదా! బాగా శ్రద్ధగా చదువుతున్నారా! వీటికి సంబంధించినవే మరికొన్నిన్నూ వీటికి ఎక్కువగా సమాధానం వెంకట్రామయ్య యిచ్చేవాడు కూతురునమ్మేందుకు.

నీ భర్తలో యింతజాగృతి వస్తుందని ఎప్పటికీ అనుకోలేదు- ఎప్పుడూ చదువే! తిరగటం బొత్తిగ మానేశాడు' తృప్తిపడినట్టు వేదవల్లి తిరిగ వుత్తరంలో వ్రాసేది.

పరీక్షలురాసొచ్చాక బాగారాశానని చెప్పకపోవడంమూలాన వెంకట్రామయ్య మనసు పలుపలువిధాలాపోవడం మొదలెట్టింది దేంట్లో జరిగింది లోపం? దేంట్లోవుంది కిటుకు? పేపర్లలోనెంబరు పడిందాకా ఆలోచిస్తూనే ఉన్నారు వేదవల్లికి ఆశ్చర్యం కలిగింది. తండ్రి వ్రాసిందంతా శుద్ధ ఆబద్ధంక్రింద తేల్చింది. ఈ ఆకస్మికానికి అల్లుడు జవాబు చెప్పలేకపోయాడు. 'చెప్ప లేనన్నాడు- తను చేసినలోపం అశ్రద్ధ ఏమీలేదన్నాడు దాన్ని అందరూ అంగీకరించారు; చివరకు దైవనిర్ణయం మనందేన్నయితే గట్టిగానమ్ముతామో కొసకు అది నమ్మకంలేకుండా పోవటం—ఎన్ని చూడటంలేదు అన్నాడు దానర్థం: అందులో ఆరకాల్లో యిద్దొకటని తప్పినందుకు అధికంగా విచారించిందల్లా తండ్రి కూతురే కనబడుతున్నారు. 'వాడిఅశ్రద్ధే' అని యింటిదగ్గర్నుంచి ఉత్తరం రాశింది తల్లి- తనతండ్రికి వీడు చదువుతున్నాడనేదే తెలీకపోటం మరీ విచారించతగ్గ విషయం- అంచేత అతనికి విచారించాల్సిన అవసరం లేకపోయింది అల్లుడూ విచారించినట్టే కనబడనీయుడు.

వెంకట్రామయ్య కూతురూ, తల్లీ ఎవ్వరూ మళ్ళా చదవమనలేక పోయారు. చదువుతాననీ చెప్పనూలేదు అల్లుడు ఒకరోజు గాబోలు— భార్య 'ఏం' చేస్తారూ? అనిఅన్నది. సమాధానం రాకపోవడంచేత మళ్ళా ఎత్తలేదు ఆప్రసక్తి.

అల్లుడిగారి దృక్పధం పూర్తిగా మారిపోయింది. ఎక్కడలేని శాంతి ఏర్పడింది రోజుకు కొన్నినిముషాలే మాట్లాడం నేర్చుకున్నాడు. పదిహేడేళ్ళప్రాయంలో తిట్టిన, కొరగాని గ్రంథాలని దూషించినవాట్ని చదవటం ఆరంభించాడు రామాయణం, భారతం, భాగవతం, ఇలాంటివే మహర్షుల మహత్తరచరిత్రలను పఠించాడు, నడకదానుదాను రామనామాన్ని ప్రత్యహం జపించుకొనే ఘట్టంలోకి దిగింది.

ఆకస్మిక మార్పుకు వెంకట్రామయ్య ఆందోళన చెందాడు కూతురు యేడ్చింది, ఇది ఈవంశంలో మీలాటివ్యక్తులకు వుండాల్సింది కాదంది చివరకు తనకీతనఆనందానికీ తీరనిఅపచారంచేస్తూన్నాడంటే, ఈమార్పు ఆరంభంనుంచీ భర్త తన దగ్గర చెడుకోక పోడాన్నిగూర్చి జ్ఞప్తికితెచ్చుకొని, ముఖ్యమైన యిద్దరిముగ్గురు స్నేహితుల చేత చెప్పించింది.

"అజ్ఞానాంధకారంలో పడి యింతవరకూ జీవితాన్ని పాపసహితం చేశాను. శేషించిన జీవితాన్నన్నా పాపరహితంచేసుకొనేందుకుపరమాత్ముడు కనువిప్పుచేశాడు." ఈ సమాధానం విని మళ్లా ఎవరూ అడగలేదుఏమిటీ సిద్ధాంత రాద్ధాంతమని

వెంకట్రామయ్య బజారుకు రావడం తగ్గించాడు ఏరాత్రులోతప్ప.

ఇంటిదగ్గర్నుంచి తండ్రి వుత్తరంవ్రాశాడు కొడుకుని పొగుడుతూ-

'నిజంగా మావాడు దైవభక్తుడు. ఆ సంగతి తెల్సుకొన్నది మొన్ననే. మోక్షానికి తప్పకుండా వెళతాడు సందేహం లేదు- ఇన్నేళ్లుగానేను భగవంతునిగూర్చి ధ్యానిస్తున్నానే పోతాననేది నాకు నమ్మకం లేదు. మావాడు సంసారాన్ని త్యజించాడంటే గొప్పకాక మరేంటి?' అని.

ఆ చివరమాటకు మండిపోయాడు వెంకట్రామయ్య. తనకూతురుకు అల్లుడు ఎంతగా అన్యాయం చేస్తూందీ దానికి అగ్నికి ఆజ్యం తోడైనట్లు వియ్యంకుడు తోడై ప్రోత్సహించటం నిప్పులు చెరిగినట్లుంది వెంకట్రామయ్యకు. తనకూతురు రేపు బి ఏ. చదవబోతుంది. పద్దెనిమిదేళ్ళ ఇంకా చాలాకాలం ఆనందాన్ని చవిచూడాల్సుంది. ఇప్పుడే భర్త సన్యాసంపుచ్చుకొని దానిజీవితాన్ని ధ్వంసంచేయడం సహించలేకపోయాడు.

చివరికి అనుకున్నాడు-

'పరువు అది అల్లుడువల్లనే పోయింది, దానికిలోపడి ఏపని చేయకుండా వుండాల్సినవసరం ఇకలేదు కూతురుజీవితాన్ని, భావనిఆలోచించి పెళ్లి చేసిన తనకి పరువుపోయిందనే జిజ్ఞాసలేదు. ఆమె ఆనందంగావుండటమే తను కోరేది, దాని కోసం ఎలాటిపనులు చేయటానికైనా పరువు ప్రతిష్ఠల కోసం వెనుదీయను పెళ్ళిచేసితీరుతాను.

ఈ భావం మనస్సులోపెట్టుకునే వియ్యంకుడికి వుత్తరం వ్రాశాడు.


ఉబ్బసపు రోగము నకు



శాస్త్రయుక్తమైన చికిత్స

ఉబ్బసపురోగము, చిటికలతోనూ మంత్రములతోనూఇతరవిధములైన ఔషధములతోనూ తప్పటికప్పుడు తగ్గినట్లు కనిపించినా ఈ మందులవలన అది దీర్ఘరోగముగామారుట తప్ప ఏవిధమైన లాభము లేదు

పురోహిత శ్వాసహారి అనేక సంవత్సరములుగా వైద్య శాస్త్రమునకు తెలిసినదే ఉబ్బసమునకు సరియైన శాస్త్రయుక్తమైన మందు యిదే అని అందరికీ తెలిసినదే చక్కగా జీర్ణం అవుతుంది. క్రమక్రమంగా ఆరోగ్యం చేకూరుతుంది. ఊపిరితిత్తులు బలపడుతవి. ఉబ్బసం శాశ్వతంగ నివారణమగును-మంచి కెమిస్టు లందరివద్ద 3.బా 6. బా.12 బా ల సీసాలలో రు 3/8.రు 6/- 10/- లకు దొరకును లేదా:డాక్టర్

పురోహిత్ ఫార్మసీ

కొల్హాపూర్. యస్. యమ్.

సి. గారికి వ్రాయుడు.



పురోహిత శ్వాసహారి

మద్రాసు స్టాకిస్టులు అప్పా అండ్ కో, బెజ : భాయ్ అండ్ కో. దాదా అండ్ కో.
రాజమండ్రి: ఈశ్వరదాస్ అండ్ కో. బెజవాడ
బెజవాడ మెడికల్ స్టోర్సు. విశాఖపట్టణము
వైజాగ్ మెడికల్ స్టోర్సు. సికింద్రాబాదు
పుండలిక్ అండ్ కో, సుబ్రిక్ వీధి నెల్లూరు;
సి.ఆర్.గోపాల్ బ్రదర్సు,ట్రంకురోడ్,ఒంగోలు,
ధన్వంతరి మెడికల్ స్టోర్సు, గుంటూరు
మెడికల్ అండ్ ఆప్టికల్ ఎంపోరియం, గుడివాడ.
గుడివాడ మెడికల్ స్టోర్సు, ఏలూరు రావ్ మెడికల్ స్టోర్సు, కాకినాడ లక్ష్మీనారాయణ. అండ్ కో, మచిలీ పట్టణం; మచిలీ పట్టణము మెడికల్ స్టోర్సు.